నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, బుధవారం 20 మార్చి 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

రైతుబంధు స్వాహా అధికారిపై వేటు

గట్టు, మార్చి 19 : బలిగేర రైతుబంధు నిధుల స్వాహా వ్యవహారం ఓ అధికారిపై వేటుకు దారితీసింది. నిధులు స్వాహా జరిగిన సమయంలో గట్టు ఏవోగా పనిచేసిన భాస్కర్ రెడ్డిని సస్పెండ్ చేశారు. ఈయన ప్రస్తుతం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అదేవిధంగా ఏఈవోగా ఉద్యోగం పొందిన వనపర్తి జిల్లాకు చెందిన నరేశ్ విద్యార్హత ధ్రువపత్రాలు నకిలీవని పోలీసులు తేల్చినట్లు సమాచారం. ఈయనపై పోలీసులు ఇదివరకే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కాగా, భాస్కర్‌రెడ్డికి మంచి పేరుంది. అయితే ఈ వ్యవహారంలో ఈయనను బాధ్యుడిని చేస్తూఅ ధికారులుచ ర్యలు తీసుకున్నారు.

అధ్యాపకుడి ఆత్మహత్యాయత్నం

వెల్దండ, మార్చి 19 : ఓ అధ్యాపకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. వెల్దండ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేస్తున్న వరికుప్పల శంకర్ మంగళవారం యథావిధిగా కళాశాలకు వచ్చారు. కాగా, ఉదయం తన వెంట తెచ్చుకున్న నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా గమనించిన తోటి అధ్యాపకులు వెంటనే 108లో కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వ్యక్తిగత కారణాల వల్లే ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు. శంకర్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని, ఆరోగ్యంగానే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

జములమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

జములమ్మ క్షేత్రం.. జనసంద్రం

- కరుణించమ్మా అంటూ భక్తుల వేడుకోలు

గద్వాల రూరల్, మార్చి 19 : నడిగడ్డ ఇలవేల్పు జములమ్మను దర్శించుకోవడానికి మంగళవారం పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో జములమ్మ క్షేత్రం జనసంద్రంగా మారింది. బైనోళ్ల శబ్దాలు, మహిళలు పూనకాలు, తల్లి కరుణించమ్మా అంటూ భక్తులు నినాదాలతో ఆలయ పరిసర ప్రాంతం మార్మోగింది. అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్ల వారుజాము నుంచే భక్తులు క్యూలో వేచి ఉన్నారు. ఆలయ గదులతోపాటు పరసరాల్లో టెంట్లు వేసుకుని నైవేద్యం వండుకొని అమ్మవారికి సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉచిత దర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం కోసం రెండు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. దర్శనం తర్వాత భక్తులు సేదతీరేందుకు ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్‌పర్సన్ గాయత్రి, ఈవో పురేందర్ సిబ్బందితో కలిసి అన్ని ఏర్పాట్లు చేశారు.

భక్తులకు దర్శనమిస్తున్న జములమ్మ

కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు జానకీరాములు, కాంబ్లే, అభిలాష్,శంకర్, ఆలయ సిబ్బంది మురళీధర్‌రెడ్డి, సంజీవరెడ్డి, రవిప్రకాశ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటనలతో..

మీట్‌ది ప్రెస్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఐదెకరాలకు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పడంతో నాలుగు, ఐదెకరాల పొలం ఉన్న రైతులు సోమవారం బ్యాంకుల వద్దకు చేరుకున్నారు. అక్కడ సిబ్బందిని వాకబు చేస్తే డబ్బులు రాలేదని బాంబ్ పేల్చారు. సీఎం ఐదెకరాల వరకు ఖాతాల్లో డబ్బులు వేశామని చెబుతుంటే మీరు రాలేదని చెబుతున్నారేంటని పలువురు బ్యాంక్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. డబ్బులు జమ అయితే మీ ఫోన్‌కు మెజేస్ వస్తుంది.. కదా అని వారు అడగ్గా.. సీఎం చెప్పాక డబ్బులు రాకుండా ఉంటాయా..? అని బ్యాంక్‌కు వచ్చామని పలువురు రైతులు వాపోయారు. కొందరు వ్యవసాయ శాఖ అధికారులకు ఫోన్ చేసి డబ్బులు ఎందుకు రాలేదని నిలదీస్తున్నారు. రైతులకు ఏం సమాధానం చెప్పాలో పాలుపోక వ్యవసాయాధికారులు మిన్నకుండిపోతున్నారు.

- పరస్పరవిరు ద్ధప్రక టనలు చేసిన సీఎం, డిప్యూటీ సీఎం
- పెట్టుబడిసా యంపై ఆశలు వదులుకుంటున్న రైతులు
- రైతుబంధుకేదిక్కు లేదు.. రైతు భరోసా ఇస్తారా..?
- కాంగ్రెస్‌పని తీరుపై పెదవివిరుస్తున్న రైతులు

ఇంకా మూడున్నర ఎకరాలకే..

రైతుబంధు డబ్బులు ఖాతాల్లో నత్తనడకన పడుతున్నాయి. ఇప్పటి వర కు నాగర్‌కర్నూల్ జిల్లాలో కేవలం మూడున్నర ఎకరాల వరకే మాత్రమే పైసలు పడ్డాయి. మూడు నెలలు గడుస్తున్నా.. మూడెకరాలకు డబ్బులిస్తే.. మొత్తానికి ఇవ్వడానికి ఎన్ని నెలలు పడుతుందని రైతులు నిలదీస్తున్నారు. పెట్టుబడి కోసం మళ్లీ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. 'పాలిచ్చే బర్రెను వదిలేసి దున్నపోతును తెచ్చుకున్న' చందంగా తమ పరిస్థితి తయారైందంటున్నారు.

రైతుబంధుపై నీలినీడలు!



కల్వకుర్తి, మార్చి 19 : రైతుబంధుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఈ పథకంపై సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తుండటంతో ఏది నిజమో అర్థం కాని అయోమయంలో రైతులు ఉన్నారు. రైతుబంధు స్థానంలో రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుక మడతేసింది. 2023 డిసెంబర్ 12 నుంచి పాత పద్ధతిన.. అంటే రైతుబంధు పథకం ద్వారా యాసంగికి పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పి రైతుల ఆశలపై నీళ్లు చల్లారు. జనవరి నెలాఖరు వరకు అర్హుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ప్రకటనలు గుప్పించారు. ఆ తర్వాత ఫిబ్రవరి ఆఖరు వరకు డబ్బులు ఇస్తామని మరోసారి ప్రకటించినా.. మూడెకరాలకు కూడా ఇవ్వలేదు. మార్చి 15 నాటికి పూర్తి స్థాయిలో డబ్బులు వేస్తామని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తొండి మాటలు చెప్పింది. దీనికితోడు డిప్యూటీ సీఎం మరో కామెంట్ విసిరారు. గత ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఐదారు నెలలు వరకు వేసింది.. ఇందులో ఆందోళన చెందాల్సిందేముందని, తప్పులను మడతపెట్టే ప్రయత్నం చేశారు. రెండ్రోజుల కిందట మళ్లీ మాట్లాడుతూ నాలుగెకరాల వరకు డబ్బులు జమ చేశామని చెబితే.. సీఎం రేవంత్ మాత్రం మరో అడుగు ముందుకేసి ఐదెకరాల వరకు సాయం అందించామని ప్రకటించారు. నాలుగు నిజమా.. ఐదు ఎకరాలకు నిజమా.. అనే విషయాన్ని పక్కన పెడితే మూడెకరాలకే మోక్షం లేదని రైతులు వాపోతున్నారు. సాయం కోసం ఎదురుచూసి చివరకు ఆశలు వదులుకునే దుస్థితికి వచ్చామంటున్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో..

నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,22,724 మంది రైతులకు 7,59,793 ఎకరాల పొలం ఉన్నది. వీరికి రైతుబంధు ద్వారా ఎకరాకు రూ.5 వేల చొప్పున ఇస్తే రూ.379.90 కోట్లు అవసరమవుతాయి. ఎకరాలోపు 1,02,912, రెండెకరాలు ఉన్న రైతులు 81,060, మూడెకరాలు ఉన్న వారు 53,617, నాలుగు ఎకరాలు ఉన్న రైతులు 34,824, ఐదు ఎకరాలు ఉన్న రైతులు 25,600, పదెకరాలు ఉన్న రైతులు 20,594, అంతకుమైగా భూమి ఉన్న రైతులు 4,117 ఉన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని వారం, పది రోజుల్లో జమ చేసేది. ఎకరం నుంచి మొదలై లబ్ధిదారులందరికీ అందేది.

రూ.5 వేలకే దిక్కులేదు.. రూ.15 వేలు ఎలా ఇస్తారు..?

కేసీఆర్ ప్రభుత్వం వానకాలం, యాసంగి సాగుకు పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ.10 వేలు అందించింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ద్వారా రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల వేళ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవేమీ పట్టనట్లు పాత సాయాన్నే అందించడంపై కర్షకులు పెదవివిరుస్తున్నారు. ఆ డబ్బులను ఇవ్వడంలో కూడా నెలలు.. నెలలు జాప్యం చేయడంతో అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. నమ్మితే నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ముందు పెట్టుబడి సాయం అందిస్తారన్న నమ్మకం లేదని వాపోతున్నారు. ఎకరాకు రూ.5 వేలు ఇవ్వడానికే చేతులెత్తేస్తే ఇక రూ.15 వేలు ఇస్తామన్న ప్రకటన అమలయ్యేది ఎప్పుడో అని రైతులు, సంఘాల నాయకులు నిట్టూరుస్తున్నారు.

ఇటుక బట్టీల వద్దవ ర్క్‌సైట్‌పా ఠశాలను ప్రారంభిస్తున్న వనపర్తి ఎస్పీ రక్షితామూర్తి

వలస కార్మికుల పిల్లల కోసం..

- వనపర్తి జిల్లా కేంద్రంలో వర్క్‌సైట్ పాఠశాల ఏర్పాటు
- ఆపరేషన్‌ము స్కాన్, స్మైల్ ద్వారా 300 మంది చిన్నారులగు ర్తింపు
- శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించినఎస్పీ రక్షి తామూర్తి

వనపర్తి టౌన్, మార్చి 19 : వనపర్తి జిల్లా కేంద్రంలోని మెట్టుపల్లి ఇటుక బట్టీల వద్ద శిశు సంరక్షణ కేంద్రం (వర్క్‌సైట్ పాఠశాల)ను మంగళవారం ఎస్పీ రక్షితామూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్, స్మైల్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా సర్వే నిర్వహించామన్నారు. సర్వేలో భాగంగా 6 నుంచి 18 ఏండ్ల మధ్య దాదాపుగా 300 మంది ఉన్నట్లు గుర్తించామని, ఇటుక బట్టీల్లో పనిచేసేందుకు నల్లగొండ, అయిజ ప్రాంతాలతోపాటు కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కార్మికులు వలస వచ్చారన్నారు. పని చేసుకోకపోతే కార్మికులకు జీవనం కొనసాగదని, పిల్లలకు సరైన పౌష్టికాహారం లభించకపోవడం, మరికొంత మంది విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని సర్వేలో వెల్లడైందన్నారు. దీంతో ప్రత్యేకంగా చొరవ చూపి వర్క్ సైట్ పాఠశాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 49 మంది వలస కూలీల పిల్లలను పాఠశాలల్లో చేర్పించి వారికి అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫాం, బూట్లు, నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సులతోపాటు పౌష్టికాహారం అందజేస్తామని, ఏడీఏఎట్ యాక్షన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉపాధ్యాయులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇటుక బట్టీల అసోసియేషన్ సహకారంతో శిశు సంరక్షణ కేంద్రం బాధ్యతలు చేపడుతున్నారని వివరించారు. అనంతరం ఇసుక బట్టీల తయారీ, వలస వచ్చిన కార్మికుల జీవన స్థితిగతులను పరిశీలించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు సురేశ్, సీడీపీవో కృష్ణచైతన్య, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, సీఐలు నాగభూషణం, శివకుమార్, వసంత్‌కుమార్, శిశు సంరక్షణ అధికారి రాంబాబు, ఎస్సై జయన్న, రామరాజు, ఇటుక బట్టీల అసోసియేషన్ సభ్యులు రవీందర్‌రెడ్డి, సురేశ్, సీతాంబరం తదితరులు ఉన్నారు.



ఎల్‌వోసీనిఅం దజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ఎల్‌వోసీ అందజేత

అలంపూర్, మార్చి 19 : ఇటిక్యాల మండలం రాజశ్రీ గార్లపాడు గ్రామానికి చెందిన చిన్న భీమన్న కొద్ది రోజులుగా వైద్య చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌వోసీని మంగళవారం ఎమ్మెల్యే విజయుడు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వావిలాల రంగారెడ్డి, పుల్లూరు నాగేశ్వర్‌రెడ్డి, బుక్కాపురం నరేందర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, అనిల్‌కుమార్ తదితరులుపా ల్గొన్నారు.

పుట్టెడు దుఃఖంలో పది పరీక్షకు..

పరీక్షకు హాజరైన జ్యోతి

దేవరకద్ర, మార్చి 19 : తల్లి మృతి చెందిన పుట్టెడు దుఃఖంతో ఓ విద్యార్థిని పరీక్షకు హాజరైన ఘటన దేవరకద్ర మండలకేంద్రంలో మంగళవారం చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం దేవరకద్రకు చెందిన నట్టలి అంజమ్మ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది. అంజమ్మకు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. రెండో కూతురు జ్యోతి పట్టణంలోని శ్రీవాణి శిశు మందిర్‌లో పదో తరగతి చదువుతూ ప్రస్తుతం పరీక్షలు రాస్తున్నది. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష సెంటర్‌కు దుఃఖంతోనే పరీక్షకు హాజరైంది. ఉదయం అంత్యక్రియలు నిర్వహించాల్సి ఉండగా ఆ విద్యార్థినికి పదో తరగతి పరీక్ష ఉండడంతో.. ఎగ్జామ్ ముగిసిన అనంతరంఅ ంత్యక్రియలుని ర్వహించారు.

కాకతీయుల చరిత్రకు సాక్ష్యం

కందూరు క్షేత్రం

- ప్రతాపరుద్రుడునిర్మించిన రామలింగేశ్వరస్వామి ఆలయం
- రేపటి నుంచి ఉత్సవాలునిర్వ హించేందుకుఏరా ్పాట్లు

మూసాపేట (అడ్డాకుల), మార్చి 19 : భక్తుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుతున్న కందూరు రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయం. అందుకే కాకతీయుల చరిత్రకు నిలయంగా చెప్పుకొంటారు. ఇది అతి పురాతనమైన ఆలయం కూడా. కాశీలో తప్పా మరెక్కడా లేనివిధంగా కల్పవృక్షాలు కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయం పరిసరాల్లో మానవుల జన్మనక్షత్రాల సంఖ్య 27కు అనుగుణంగా ఉన్నాయి. అందుకే అతి పవిత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచింది. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామంలో ఎన్‌హెచ్-44 నుంచి కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో రామలింగేశ్వరస్వామి ఆలయం ఉన్నది. ఆలయ ప్రాంగణంలో నిర్మలమైన వాతావరణం, ఆలయాన్ని అనుసరించి ఎత్తైన పెద్దకొండ ఉంటుంది. ఆ ఆలయం పక్కనే స్వామివారి కోనేరు. ఆ కోనేరు చుట్టూ కల్పవృక్షాలు ఉంటాయి. స్వామివారి కోనేరులో స్నానమాచరించి, స్వామి దర్శనం అనంతరం కల్పవృక్షాల చెట్ల నీడలో కూర్చొని భోజనం చేసి ఇతరులకు పంచిపెట్టినా వారు చేసిన పాపాలు తొలగిపోతాయని ప్రజల నమ్మకం. ఆ ఆలయాన్ని 11వ శతాబ్దంలో కాకతీయ వంశానికి చెందిన ప్రతాపరుద్రుడు నిర్మించినట్లు పాలమూరు జిల్లా దేవాలయాలు అనే గ్రంథంలో లిఖించబడింది.

ఆలయ చరిత్ర..

పూర్వం కందూరు గ్రామానికి చెందిన తమ్మలి వంశానికి చెందిన మహిళ కొండపై ఉన్న రామలింగేశ్వరస్వామిని ప్రతిరోజూ దర్శించుకొని పూజించేందుకు వెళ్లేది. ఆమె గర్భవతి కావడంతో రామలింగేశ్వరస్వామితో స్వామి నేను ప్రతిదినం ఈ గుట్టెక్కి నిన్ను దర్శించుకోవడానికి చేతకావడం లేదు. మళ్లీ ఎంతకాలానికి నీ దర్శనభాగ్యం కలిగి మిమ్మల్ని సేవించుకోగలనో అని బాధతో స్వామి ముందు రోదించింది. ఆమె భక్తికి స్వామి ప్రత్యక్షమై నీవు రాకుంటే నేనే నీవెంట వస్తాను. నీవు ఎక్కడి వరకు రాగలవో అక్కడి వరకు వెనుదిరిగి చూడకుండా వెళ్లమని చెప్పారు. ఆమె కొంత ముందుకు వెళ్లగానే ఆమెతోపాటు స్వామివారు రథసారథై బయలుదేరాడు. ఆయన రథం రాళ్లపై వస్తు గుట్టదిగుతుండడంతో అతి భయంకరమైన భీకర శబ్దాలు, గంటల చప్పుడుకు భక్తురాలు భయభ్రాంతురాలై వెనుదిరిగి చూసింది. ఆమె అక్కడే శిలగా మారండంతోపాటు స్వామివారి రథం విరిగి రెండు చక్రాలలో ఒకటి పడికోనేరుగా ఏర్పడిందని, రెండో చక్రం స్వయంభువుగా లింగాకృతి దాల్చినట్లు చెప్పుకుంటారు. అందుకే స్వామివారికి నేటికి పానపట్టం లేదు. సాధారణ లింగాకృతి రూపంలోనే దర్శనం ఇస్తారు. కేవలం ఉత్సవ రోజుల్లోనే స్వామి వారి నిజరూప దర్శనం లభిస్తుంది.

స్థలమహిమ..

కాకతీయ వంశానికి చెందిన ప్రతాపరుద్రుడు పాలనలో కందూరు రామలింగేశ్వరుడు భక్తుల పాలిట కొంగు బంగారమని, ఆయన పిలిస్తే పలికేదైవమని ప్రసిద్ధి చెందడంతో ఆయనే ప్రత్యేకంగా వచ్చి దర్శించుకొని ప్రజల నమ్మకాన్ని పరీక్షించినట్లు పూర్వీకులు చెప్పేవారు. స్వామివారి మహిమ ప్రతాపరుద్రుడికి తెలియడంతో ఆయన 11వ శతాబ్దంలో ఆలయ నిర్మాణం పూర్తి చేయడంతో పాలమూరు ఆలయాల్లో ప్రథమదిగా గుర్తించినట్లు గ్రంథంలో లిఖించినట్లు చెప్పుకొంటారు. ఆలయ పరిసరాల్లో ఉన్న కల్పవృక్షాలు అత్యంత మహిమ గల చెట్లుగా భావిస్తారు.

దక్షిణకాశీగా..

కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో కాశీలో తప్ప మరెక్కడా లేనటువంటి కల్ప (కదంభ) వృక్షాలు ఉన్నాయి. అందుకే కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయానికి దక్షిణకాశీ అని పేరు వచ్చింది. ఈ వృక్షాలు మహామహిమ గల వృక్షాలు. వాటి నీడలో వంటచేసి అన్నదానం చేసి, చెట్ల కింద నిద్రపోతే సకల దోషాలు పోయి, చేసిన పాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.



కందూరు రామలింగేశ్వరస్వామి మూలవిరాట్

కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయం

ఉత్సవ కార్యక్రమాలు..

రామలింగేశ్వరస్వామి ఉత్సవాలు 21 నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు అంకురార్పణం, ధ్వజారోహణం, 22న హోమం, పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, 23న రుద్రాభిషేకం, ప్రభోత్సవం, వృషభవాహన సేవ, 24న ఏకాదశ రుద్రాభిషేకం, బలిహరణం, రథోత్సవం, 25న వృషభవాహన సేవ, 26న మహాపూర్ణాహుతి, తీర్థావళి కార్యక్రమాలు ఉంటాయి. 26 నుంచి 15 రోజులపాటు జాతర కొనసాగుతుంది. రథోత్సవంతో పాటు జాతర సమయంలో భక్తులకు రామలింగేశ్వరస్వామి నిజరూప దర్శనం ఉంటుంది. అందుకే జిల్లాతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తారు. ఉత్సవాలు ఏప్రిల్ 17వ తేదీ శ్రీరామనవమి వరకు కొనసాగుతాయని ఆలయ ఈవో రాజేశ్వర్‌శర్మ తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

కల్యాణ మండపం పనులను పర్యవేక్షిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

ఆలయాభివృద్ధి పనుల పరిశీలన

- మన్యంకొండ వెంకన్నను దర్శించుకున్న దేవాదాయశాఖ అధికారులు

పాలమూరు, మార్చి 19 : ప్రభుత్వ ఆదేశాల మేరకు మన్యంకొండలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులను మంగళవారం దేవాదాయ శాఖ స్థపతి వల్లినాగయ్యగం, ఎస్ఈ మల్లికార్జున్ రెడ్డి, డీఈ శర్మ, ఏఈ బాలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు ఆలయం వద్ద నూతనంగా చేపట్టిన ప్రాకార నిర్మాణం, కల్యాణ మండపం, కొండపై భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేసి క్యూలు, లడ్డూ ప్రసాద కౌంటర్లు, అన్నదాన గదుల నిర్మాణానికి సంబంధించిన పనులను అధికారులకు వివరించారు.

అంతకుముందు వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు నిత్యానందచారితోపాటు ఆలయ సిబ్బంది ఉన్నారు.

పీయూలో జాబ్‌మేళా

పీయూలో జాబ్‌మేళా

పాలమూరు, మార్చి 19 : పాలమూరు విశ్వవిద్యాలయంలోని పీజీ కళాశాలలో ఎంఎస్ఎన్ ల్యాబొరేటిస్ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్‌మేళాను నిర్వహించినట్లు ప్లేస్‌మెంట్ అధికారి డా.అర్జున్‌కుమార్ తెలిపారు. మేళాను పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగంలో మంచి నడవడిక, ప్రవర్తన ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. ఎంఎస్ఎన్ హెచ్ఆర్ సీనియర్ మేనేజర్ ఉమారాణి ప్లేస్మెంట్ డ్రైవ్ ప్రక్రియ, భవిష్యత్తు గురించి వివరించారు. మేళాకు 69 మంది హాజరు కాగా 31 మంది ఎంపికయ్యారు. వారిని వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పీయూ పీజీ కళాశాల సిబ్బంది, ఎంఎస్ఎన్ ల్యాబ్స్ అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న హెచ్ఆర్ మేనేజర్